క్లుప్తంగా

రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ



ప్రతిష్ఠాపనలో మాజీ మేయర్ తదితరులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లోని మిధాని టౌన్‌షిప్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మతల్లి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రాముగౌడ్, గిరిముదిరాజ్, చింటూ,ఆంజనేయులు, శ్రవణ్, విష్ణు, అమిత్, వినయ్, వసంత్, సాయి, సిద్దు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించండి

బడంగ్‌పేట్: అంబేడ్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బొల్లపల్లి కుమార్ కోరారు. శుక్రవారం అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్‌సుందర్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం కుమార్ మాట్లాడుతూ.. ఈ నెల14న నిర్వహించే జయంతిని పురస్కరించుని అంబేడ్కర్ విగ్రహాన్ని అలంకరించాలని, అభిమానులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలని విన్నవించారు. అన్ని పార్టీల నేతలను ఆహ్వానించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ బీఎంసీ అధ్యక్షుడు సూర్ణగంటి అర్జున్, వెంకటేశ్వర్లు, సాయికుమార్ ఉన్నారు.

బైక్ ర్యాలీలో పాల్గొనండి

కందుకూరు: హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శనివారం అన్ని గ్రామాల నుంచి బైక్‌లతో ర్యాలీగా మండల కేంద్రానికి చేరుకోవాలని బీజేపీ శ్రేణులను పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటలో కోరారు. ఉదయం 10 గంటల నుంచి ర్యాలీలో భక్తులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వ్యక్తిపై ఫిర్యాదు

మీర్‌పేట: ఇంట్లో సిమెంటు పడుతోందన్నందుకు మాజీ కార్పొరేటర్ భర్త తనపై దాడి చేశాడని ఓ వ్యక్తి మీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం.. జిల్లెలగూడకు చెందిన మాజీ కార్పొరేటర్ భర్త సిద్దాల శ్రీశైలం, తన ఇంటి నిర్మాణం పనులు చేపట్టాడు. ఈ క్రమంలో పక్క ఇంట్లో నివాసముండే ఆంజనేయులు తన ఇంట్లో సిమెంటు పడుతోందని అభ్యంతరం తెలిపారు. ఇదే విషయమై ఇరువురి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ క్రమంలో శ్రీశైలం తనపై దాడి చేశాడని పేర్కొంటూ ఆంజనేయులు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. కాగా.. ఆంజనేయులే మొదట తన కాలర్ పెట్టుకుని దాడికి యత్నించాడని, పనివాళ్లు అడ్డుకోవడంతో ప్రమాదవశాత్తు కిందపడి గాయాలయ్యాయని శ్రీశైలం తెలిపారు. ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.

రేషన్ దుకాణాలకు మోదీ చిత్రాలు



డీలర్‌కు మోదీ చిత్ర పటాన్ని అందజేస్తున్న బీజేపీ నాయకులు

పహాడీషరీఫ్: చౌక ధరల దుకాణాల్లో ప్రధాని మోదీ ఫొటోను పెట్టాలని బీజేపీ జల్లపల్లి నాయకులు అన్నారు. శుక్రవారం స్థానిక రేషన్ దుకాణాలతో పాటు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్‌కు మోదీ చిత్ర పటాలను అందజేశారు. రేషన్ సరుకుల పంపిణీలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని, ప్రధాని ఫొటో తప్పనిసరిగా పెట్టాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు వివేకానంద గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎనగండ్ల శ్రీధర్ గౌడ్, సీనియర్ నాయకులు మల్లేశ్ యాదవ్, శాంత కుమార్, పెబ్బేటి నాగార్జున, సంతోష్ కుమార్, మురళీ కృష్ణ, భరత్, కిట్టు ఉన్నారు.

అమ్దాపూర్ సబ్‌స్టేషన్ బ్రేక్‌డౌన్

మొయినాబాద్: ఈదురు గాలులతో కూడిన వర్షానికి గురువారం రాత్రి చిన్నగోల్కొండలోని 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ బ్రేక్‌డౌన్ కావడంతో, అమ్దాపూర్ సబ్‌స్టేషన్ పరిధి గ్రామాలకు ఇతర సబ్‌స్టేషన్ల నుంచి సరఫరా అందించామని ఏఈ హమునాయక్ తెలిపారు. అమ్దాపూర్ సబ్‌స్టేషన్‌కు చిన్నగోల్కొండ 132 కేవీ సబ్‌స్టేషన్ నుంచి సరఫరా అవుతుందని, గురువారం రాత్రి 7.30 గంటలకు ఆ సబ్‌స్టేషన్ బ్రేక్‌డౌన్ కావడంతో అమ్దాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని బాకారం ఫీడర్‌కు అజీజ్‌నగర్ సబ్‌స్టేషన్ నుంచి, వెంకటాపూర్ ఫీడర్‌కు కేతిరెడ్డిపల్లి సబ్‌స్టేషన్ నుంచి, అమ్దాపూర్ ఫీడర్‌కు మొయినాబాద్ సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అందించామన్నారు.



మీర్‌పేట: బాలాపూర్‌లో పూలే విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి



కందుకూరు: కూడలిలో పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

పూలే జీవితం ఆదర్శనీయం

సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జీవితం ఆదర్శనీయం. మహనీయులు చూపిన మార్గంలో యువత ముందుకు సాగాలి. వారి ఆశయ సాధనకు కృషి చేయాలని వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు సూచించారు. పూలే జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధి ప్రాంతాల్లో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. మహిళల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



మహేశ్వరం: పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న పీసీసీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి తదితరులు



బడంగ్‌పేట్: బాలాపూర్‌లో..



కందుకూరులో.. సీపీఎం నాయకులు



కందుకూరు: నేదునూరులో..

ముస్లింల ఆస్తులు కొల్లగొట్టేందుకే బిల్లు



నిరసన తెలుపుతున్న ముస్లింలు

వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలి: ముస్లింలు

పహాడీషరీఫ్: ముస్లింల ఆస్తులు కొల్లగొట్టేందుకే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును తెచ్చిందని ముస్లింలు ఆరోపించారు. బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఉజ్మా షాకీర్ ఆధ్వర్యంలో శుక్రవారం జల్‌పల్లి మున్సిపాలిటీలో ముస్లింలు భారీ నిరసన ర్యాలీ తీశారు. ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. వెంటనే వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత రెడ్డి, బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌ల పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు కొనసాగింది.

ముగిసిన సినర్జీ సమ్మిట్



సమ్మిట్‌లో పాల్గొన్న ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు

నందిగామ: మండల పరిధిలోని మోదళ్లగూడ శివారులోని సింబయాసిస్ అంతర్జాతీయ విశ్వ విద్యాలయంలో మూడు రోజులగా నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు(ఐఈఈఈ) సినర్జీ సమ్మిట్ శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి అమెరికాలోని కార్నెగీ మెలాన్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ అలెక్సా వైబెల్, యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన సీనియర్ డేటా శాస్త్రవేత్త డాక్టర్ సామ్యూల్ పినిల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమకాలీన సాంకేతిక పరిజ్ఞానం, అభివృద్ధి చెందిన పరిశోధనాపరిధులు, భవిష్యత్ అవకాశాలపై చర్చలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ సమ్మిట్‌తో విద్యార్థులకు పరిశోధనలపై అద్భుతమైన ప్రేరణ లభించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్రెజిల్‌కు చెందిన ప్రొఫెసర్ మార్సె, పుణేకు చెందిన యశ్వంత్ గుప్తా, బంగ్లాదేశ్‌కు చెందిన బంగ్లాదేశ్ వర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన ఎడిటోరియల్ బోర్డు సభ్యుడు ప్రొఫెసర్ షైఖ్ ఫత్తాహ్, ప్రొఫెసర్లు షాజ్, అభిషేక్ మహేశ్, అప్పాజీ, హేమంత్ జుయాల్, చిరాగ్ పాన్‌వాలా, శశికాంత్ పాటిల్, అడోల్ఫో గార్సియా, సింబాయాసిస్ వర్సిటీ డైరెక్టర్ రజనీకాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలను అరికట్టు తల్లీ..



ఉప్పలమ్మ ఆలయానికి వినతిపత్రం సమర్పిస్తున్న కమలనాథులు

బడంగ్‌పేట్: అవినీతి అక్రమాలను అరికట్టు తల్లీ అని బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పలమ్మ ఆలయానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం పార్టీ కార్పొరేషన్‌-1 అధ్యక్షుడు రాళ్లగూడం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లో అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. రోడ్లు, నాలాలు, పార్కులు, స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని వాపోయారు. శివసాయినగర్ డ్రైనేజీతో అవుట్‌లేట్ లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోనేవారు లేని ఆరోపించారు. ఎంసీఆర్ కాలనీలో రోడ్డును కబ్జా చేసి, వ్యాపార సముదాయాలు నిర్మించారని, ఇదే విషయాన్ని అడిషనల్ కలెక్టర్, హైడ్రా కమిషనర్, ఎమ్మెల్యే సబితా రెడ్డికి ఫిర్యాదు చేసినా స్పందన లేదని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమాలపై తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నడికుడి యాదగిరి, చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, నర్సింహారెడ్డి, కుంటి భాస్కర్, సైదులు, రాజ్‌కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయాలను వివరించండి

ఆమనగల్లు: కాంగ్రెస్ ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రభుత్వంపై విపక్షాలు చేస్తున్న విషప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. నగరంలోని తన నివాసంలో శుక్రవారం జ్యోతిరావ్ పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కేంద్రం



తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం నాయకులు

ముస్లిం కమిటీ అధ్యక్షుడు ఫరీద్

మహేశ్వరం: ముస్లింలపై బీజేపీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ముస్లిం మహేశ్వరం కమిటీ అధ్యక్షుడు ఎంఏ.ఫరీద్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ తీశారు. అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించడంతో పాటు.. తహసీల్దార్ సైదులుకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలను విభజించి పాలిస్తుందని విమర్శించారు. కుల, మత విద్వేషాలు సృష్టిస్తోందని మండిపడ్డారు. వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకునేే కుట్రలు చేస్తుందని అనుమానం వ్యక్తంచేశారు. సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మత గురువు సయ్యద్ అహ్మద్, కమిటీ నాయకులు మహ్మద్ అబ్దుల్ సమీర్, మహ్మద్ మోసీన్ ఖాన్, అజం, సయ్యద్ షకీల్ అలీ, సయ్యద్ అదిల్ అలీ, హాజీబాబా, అలీ బవజీర్, సలీంఖాన్, అహ్మద్, ముస్తాక్ ఖాద్రీ, దస్తగీర్, రిజ్వాన్ పలువురు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

ఆమనగల్లు: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే ప్రజల్లో తగిన గుర్తింపు లభిస్తుందని ఎస్ఐ వెంకటేశ్, తలకొండపల్లి ఎస్ఐ శ్రీకాంత్‌లు అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో సీఐగా పనిచేస్తూ ఆర్‌జీఐఏ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు బదిలీ అయిన సీఐ ప్రమోద్‌కుమార్‌కు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్ఐ సీతారాంరెడ్డి, ఏఎస్ఐలు బాల్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు లక్ష్మణ్, శ్రీనివాస్‌గౌడ్, టైటాస్, సిబ్బంది శ్రీను, శ్రీశైలం, శివకుమార్, రఘు, మహేశ్, శివారెడ్డి, భాను, ప్రవీణ్, పుష్పలత, సుజాత, శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



సిరిపురం కాలనీలో సీసీరోడ్డు పనులు పరిశీలిస్తున్న కమిషనర్ సరస్వతి

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధి అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి అన్నారు. శుక్రవారం నాదర్‌గుల్ సిరిపురం కాలనీలో కొనసాగుతున్న సీసీరోడ్డు పనులను కమిషనర్ పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలని గుత్తేదారును ఆదేశించారు. అక్కడి నుంచి కుర్మల్‌గూడలోని పారిశుద్ధ్య వనరుల ఉద్యాన కేంద్రానికి వెళ్లారు. చెత్త సేకరణకు వస్తున్న ఆటోలకు తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని కాలనీ వాసులకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా నీరు అందించాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, సిబ్బంది ఉన్నారు.

రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ

మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణనాయక్



దావూద్‌గూడలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కందుకూరు: కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణనాయక్, జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి విమర్శించారు. మండల పరిధిలోని ధన్నారం, చిప్పలపల్లి, మురళీనగర్, దావూద్‌గూడ, పెద్దమ్మతండాల్లో శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వ పాలనలో రాజ్యాంగాన్ని, రాజ్యాంగ విలువలను కాలగర్భంలో కలిపేలా ప్రయత్నం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను అవమానించేలా కేంద్ర మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. దేశ ప్రజలు గౌరవంగా జీవించాలంటే ఒక్క కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాడపు వెంకటేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య, బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జగన్, వెంకటేష్, ఉపాధ్యక్షుడు సయ్యద్ అజీజ్, వి.బాబు, సీనియర్ నాయకులు పాండు, చిర్ర సాయిలు, సుజాత, శేఖర్‌రెడ్డి, బి.పాండురంగారెడ్డి, జె.బలరాం, రూప్లా నాయక్, ఎస్.లచ్చానాయక్, బిచ్చానాయక్, జి.కుమార్, ఎస్.ప్రభాకర్, డి.నర్సింహ, ఎం.యాదగిరి, శేఖర్, ధన్‌రాజ్, బాలరాజ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య



అంగన్‌వాడీ కేంద్రంలో మాట్లాడుతున్న అందెబాబయ్య, నాయకులు

షాద్‌నగర్: కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపడుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధుల అమలుతీరుపై ఈ నెల 11, 12, 13న 'గావ్ చలో–బస్తీ చలో' కార్యక్రమానికి బీజేపీ పిలుపునిచ్చింది. పార్టీ జాతీయ కమిటీ ఆదేశాల మేరకు శుక్రవారం మండల అధ్యక్షుడు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం, రేషన్‌షాపు, బ్యాంకు, గ్రామ పంచాయతీ కార్యాలయం, ముద్ర యోజన, కిసాన్ సమ్మాన్ లబ్ధిదారులను, రైతులను స్వయం ఉపాధి యువకులు, మహిళలను కలుసుకుని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. అనంతరం అందెబాబయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రేషన్‌షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను పక్కదారి పట్టిస్తోందన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, కార్యక్రమాలు సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే చేపట్టడం జరుగుతుందని అన్నారు. కేంద్రం అందజేస్తున్న నిధులతో చేపడుతున్న కార్యక్రమాలను తామే చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న పథకాలపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వెంకటేష్‌గుప్తా, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేష్, నాయకులు ప్రశాంత్, వినోద్, అంజయ్యగౌడ్, బాబు, ఆనంద్, శివకుమార్, మహేష్, రవి, శ్రీకాంత్, వినోద్, శివ, రామకృష్ణ, పవన్‌కళ్యాణ్, ప్రశాంత్, సుమన్, వెంకటేశ్, సదానంద్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మంజుల ఇంట్లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: సన్న బియ్యంతో పేదలు కడుపు నిండా భోజనం చేస్తున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు నెహ్రూ నగర్ కాలనీలో రేషన్ కార్డు లబ్ధిదారురాలు మంజుల ఇంట్లో ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. పేదలు కడుపునిండా భోజనం చేయాలనే ఉద్దేశ్యంతో రేషన్‌కార్డులు ఉన్న లబ్ధిదారులందరికీ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తోందని చెప్పారు. గత పాలకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నా భిన్నం చేసినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ వన్నాడ ప్రకాశ్‌గౌడ్, నాయకులు విశ్వం, సర్వర్‌పాషా, కృష్ణారెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, ఖదీర్, జహంగీర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల్లోనే దొడ్డు బియ్యం

- నిల్వల వివరాలు సేకరించిన అధికారులు
- 29 రేషన్ షాపుల్లో 48,409 క్వింటాళ్లు



రేషన్‌షాపులో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం బస్తాలు

కేశంపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. గత నెలలో వచ్చిన దొడ్డు బియ్యం పంపిణీ చేయగా మిగిలిన దొడ్డు బియ్యం రేషన్ దుకాణాల్లో ఉన్నాయి. మిగిలిన బియ్యం దుర్వినియోగం కాకుండా నిల్వల సమాచారాన్ని ఇప్పటికే మండలాధికారులు సేకరించారు. మండలంలో 19 రెవెన్యూ గ్రామాల పరిధిలో 29 రేషన్‌షాపులు ఉన్నాయి. ఈ రేషన్ షాపుల పరిధిలో 48,409 కిలోల బియ్యం నిల్వలున్నాయి.

పురుగు చేరితే తరుగు

29 రేషన్‌షాపుల పరిధిలో తెల్లరేషన్‌కార్డులకు సంబంధించి 35,997 కిలోల బియ్యం, అన్నపూర్ణ కార్డులకు గాను 2,940కిలోల బియ్యం, అంత్యోదయ కార్డులకు గాను 5,820 దొడ్డుబియ్యం రేషన్ షాపుల పరిధిలో మిగిలాయి. అధికారులు మిగులు నిల్వ ఉన్న దొడ్డు బియ్యాన్ని వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది. పాఠశాలలకు అందించే బియ్యం సకాలంలో అదించకపోవడంతో గతంలో రేషన్‌షాపుల్లోనే పురుగు చేరి తరుగు ఏర్పడింది.

స్టాక్ వివరాలను అందించాం



రేషన్ షాపుల్లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం ఏ షాపులో ఎంత నిల్వ ఉన్న విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశాం. ప్రస్తుతం దొడ్డు బియ్యం రేషన్‌షాపుల్లోనే నిల్వ ఉన్నాయి. ఆదేశాలు వస్తే బియ్యాన్ని తరలిస్తాం.

– అజాంఅలీ, తహసీల్దార్, కేశంపేట

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం

చేవెళ్ల: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం అన్నారు. మండల పరిధిలోని అల్లవాడలో శుక్రవారం ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలకు కేఎస్.రత్నం పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు ఎస్.ప్రభాకర్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, డాక్టర్ వైభవ్‌రెడ్డి, మానిక్యరెడ్డి, ఆంజనేయులుగౌడ్, శర్వలింగం పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

షాబాద్: రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో పార్టీ మండల అధ్యక్షుడు మద్దూరు మాణెయ్య ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, పార్టీ చేవెళ్ల, షాబాద్ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, మాణెయ్య, మండల ప్రధాన కార్యదర్శి హరీష్, నాయకులు మహేష్, రాఘవేందర్, మల్లారెడ్డి, రమేష్, శ్రీను, నరేష్, చారి పాల్గొన్నారు.